



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 2 జూన్ 2025

# ప్రజల తీర్పును వెన్నుపోటు
# అనడం సిగ్గుచేటు



వైసిపి అరాచక పాలనను ప్రజలు కూకటివేళ్లతో పెకలించిన రోజు జూన్ 4

గత 5 ఏళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు మభ్యపెట్టింది జగనే

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రకాశం / తూర్పునాయుడుపాలెం, మేజర్‌న్యూస్:

గత 5 ఏళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన జగన్ నేడు వెన్నుపోటు దినోత్సవం పేరుతో నిరసనలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలో మీడియాతో మాట్లాడుతూ....వైసిపి అరాచక పాలనను ప్రజలు కూకటివేళ్లతో పెకలించిన రోజు జూన్ 4. ప్రజల తీర్పును వెన్ను పోటు అనడం సిగ్గుచేటు. గత 5 ఏళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచింది జగనే. రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పించన్‌ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందిస్తున్నాం. దీపం పథకం కింద మిగతా 3లో...









ప్రకాశం జిల్లా కొండేపి మండలం కె.ఉప్పాలపాడులో ఆదివారం రేషన్ సరుకులు పంపిణీని ప్రారంభించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



## అంకాలమ్మ తిరునాళ్లలో ఎడ్ల పందేలు ప్రారంభం

వివరాలు 7 లో

# స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసిన ఘనత జగన్‌ది

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: వెన్నుపోటు అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అని అందరికీ తెలుసునని, దుర్మార్గపు ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలను వంచించి కుటుంబంలో తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచి, బాబాయి గొడ్డలిపోటును రాజకీయం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు అంటుంటే హేళనగా ఉందని, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో ఖండించారు. ఏడాది ప్రజా పాలన చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు అంటూ నిరసన కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. గత వైసీపీ చేసిన ద్రోహాలు ప్రజలు మర్చిపోలేదని, నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారని విమర్శించారు. విద్యార్థి, యువత, వృద్ధులు, ఉద్యోగ వర్గాలు, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి కేవలం 11 సీట్లకు పరిమితమైన జగన్ రెడ్డి నేనున్నానంటూ మిగతా 3లో...

## ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా
# రేషన్ డీలర్లు పనిచేయాలి

చీమకుర్తిలో రేషన్ షాప్ వద్ద సరుకుల పంపిణీ ప్రారంభంలో ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని తూర్పు బజారులో చౌక ధరల దుకాణం వద్ద రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకులు మిగతా 3లో...



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చౌక దుకాణాల్లో రేషన్ బియ్యం పంపిణీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: చౌక దుకాణాల వద్దే జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ కె వెంకటేశ్వర రావు పుల్లలచెరువు మండల కేంద్రం లోని, ఎస్సీ పాలెం కమ్మవారిపల్లెలో ఉన్న షాపులను ప్రారంబించారు. కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని మళ్లీ రేషన్ దుకాణాల వద్దే ప్రారంభించిందని మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ అన్నారు. ఈ పద్దతి ద్వారా కూటమి ప్రభుత్వానికి ఖర్చు తగ్గి ప్రభుత్వంపై కొంత భారం తగ్గుతుందని ఆయన అన్నారు.




జూన్ నుంచి ప్రతి ఒక్కరూ రేషన్ షాపులు వద్ద రేషన్ బియ్యం తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం డీలర్ల వద్దే పంపిణీ చేయాలనే ఉద్దేశంతో జూన్ నుంచే దీన్ని అమలు చేసిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వాహనాల ద్వారా బియ్యం పంపిణీని ప్రారంభించిందని గత ప్రభుత్వ పద్ధతిని ఆపివేసి కూటమి ప్రభుత్వం పాత పద్ధతిని తీసుకువచ్చిందని తహసిల్దార్ తెలిపారు. గత ప్రభుత్వం పద్ధతి ద్వారా బియ్యం పంపిణీ చేస్తే ఖర్చు చాలా ఎక్కువగా అవుతోందని భావించిన కూటమి ప్రభుత్వం పాత పద్ధతిని తిరిగి అమలు చేసింది అని అన్నారు. జూన్ 1 నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్,ఉప్పల హను మంత్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, ఎల్ల య్య, ఎస్సి పాలెం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ మరియు కొల్లూరు మండల రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు మరియు చింతరలంక మాజీ సర్పంచ్ కోగంటి శివ వెంకటేశ్వరరావు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏ రేషన్ షాపులోయైనా సరుకులు తీసుకోవచ్చు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఇకనుండి కార్డుదారులు మీకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపులోనైనా సరుకులు తీసుకోవచ్చు అని నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి అన్నారు. ఆదివారం చెరుకుపల్లి టౌన్‌లో గల 0750240 రేషన్ షాపును ఆయన ప్రారంభించి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాలు ఎప్పుడు మన వీధికి వస్తాయో తెలీదు. చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల ఇబ్బందిని గ్రహించిన కూటమి ప్రభుత్వం వాహనాల రద్దు చేసింది. ఈనెల 1 తేదీ నుండి 15వ తేదీ వరకు మీకు దగ్గరలో ఉన్న రేషన్ షాపులో రేషన్ సరుకులు తీసుకెళ్లవచ్చు అని ఆయన తెలిపారు. అలాగే మండలంలోని రేషన్ డీలర్లు వారి రేషన్ షాపులను గ్రామాలలోని కూటమి నాయకులతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి ఓంకార్, టిడిపి నాయకులు దివి రాంబాబు, విస్సాం శెట్టి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, జనసేన నాయకులు దూళ్ళ సురేష్, వై రవి కిరణ్, జి కాంతయ్య, నాగుల బాబు, లచ్చి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## 'మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలి'



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మద్యం దుకాణదారులు సమయ పాలన పాటించి నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె విజయ తెలియజేశారు. ఆదివారం వేమూరులో మద్యం దుకాణాలను చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కార్యాలయం సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించిన మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేయాలని అదే విధంగా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన షాపులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులకు పులు సూచనలు అందజేశారు. ఆమెతోపాటు ఎక్సైజ్ సీఐ రవి, ఎస్సై శ్రీరామ్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## రేషన్ వాహనాల తొలగింపు కక్ష సాధింపు చర్య



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 20వేల మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీల, పొట్టను కొట్టి వారి కుటుంబాలను రోడ్డున పడేయటమా ఎంత వరకు సమంజమని వైయస్సార్సీపి నిజాంపట్న మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రేషన్ పంపిణీ వాహనాల తొలగింపు కక్ష సాధింపు చర్యన్ని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా ఇంటి వద్దకే వచ్చి సేవలందిస్తూ వరదలు, విపత్తుల సమయలలో బాధితులకు మరింత సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదా అంటూ ప్రశ్నల వర్షంకురిపించారు. మరోవైపు హేతుబద్ధీకరణ పేరుతో గ్రామ వార్డు సచివాలయాలపై రాష్ట్ర ప్రభుత్వం కక్షగట్టి అందులో ఉన్న 33 వేల శాశ్వత ఉద్యోగులకు శాశ్వతంగా సమాధి కట్టబోతుందన్నారు. గ్రామంలో అందుబాటులో ఉండి సేవలందిస్తున్న విలేజ్ క్లినిక్ లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు, ఇలా అన్ని వ్యవస్థల్ని నిర్వార్యం చేశారని ఆరోపించారు. తాజాగా ఈ చర్య కారణంగా రేషన్ వాహనాల తొలగింపులో వారి కష్టాలు మరింత పెరిగాయని ఈ వాహనాలపై ఆధారపడిన 20వేల మంది ఉద్యోగులు రోడ్డున పడవలసి వచ్చిందని వారికి ప్రత్యామ్నాయం చూపలేదని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. మొత్తానికి తెలుగుదేశం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో వాలంటరీలుగా పనిచేస్తున్న 2.6 లక్షల మంది ఏపీ బేవర్ జస్ కార్పొరేషన్, ఏపీ సైబర్ నెట్ లో తొలగించిన వాటితో కలిపితే మొత్తం మూడు లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని తెలుగుదేశం ప్రభుత్వం యాదాద్రి పాలన ఎన్ని లక్షల కుటుంబాలు ప్రజల పొట్ట కొట్టడం టిడిపికే చెల్లు బాటని ఆయన ప్రశ్నించారు.

## రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ షాపుల వద్ద రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండల గ్రామాలలోని పలు రేషన్ షాపుల వద్ద ఆదివారం లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శాసనసభ్యుల సూచనల మేర మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని పలు దుకాణాల వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పలు దుకాణాల వద్ద తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,ఆర్ఐ తన్నీరు లీలా ఆనంద ఫణి కుమార్ మరియు వీఆర్వోలు పాల్గొని రేషన్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లడుతూ గత వై సి పి ప్రభుత్వం లో ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలను రోడ్లపై ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారన్నారు. ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించిందని,ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా గత పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మండల గ్రామ స్థాయి అధికారులు,టీ డి పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,లబ్ది దారులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామపంచాయతీలో ఆదివారం రేషన్ దుకాణాన్ని సర్పంచ్ లక్ష్మీప్రసన్న భర్త భూపతి యాదవ్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి 15వ వరకు రేషన్ దుకాణాల వద్ద రేషన్ అందిస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనించి రేషన్ దుకాణాల వద్దకే వచ్చి రేషన్ తీసుకోవాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ రాజగోపాల్ రెడ్డి, భూపాల్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వెలిగండ్ల రేషన్ దుకాణాన్ని ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడు రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా కార్డు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలన్నారు. రేషన్ షాప్ ప్రారంభ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్.వాసు పాల్గొని మాట్లాడుతూ ప్రతి డీలరు రేషన్ షాపును ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు రేషను షాపును తెరిచి బియ్యం పంపిణీ చేయాలన్నారు. వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, వెలిగండ్ల డీలర్ రాజ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల ద్వారా సరుకుల పంపిణీ హర్షణీయం: రామాంజనేయులు



రేపల్లె, మేజర్‌న్యూస్: గత వైసీపీ ప్రభుత్వ అసమర్ధ నిర్ణయం వలన ప్రభుత్వ ఖజానాకు గండి పడిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు విమర్శించారు. ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయడం వల్ల ప్రభుత్వంపై రూ. వందల కోట్లలో భారం పడిందని అన్నారు. తిరిగి పాత పద్ధతి లో రేషన్ డిపోల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆదివారం రేషన్ డిపోల ద్వారా సరుకులను పంపిణీ కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీకి గత వైసిపి ప్రభుత్వం సుమారు 1,700 కోట్ల రూపాయలు వెచ్చించిందని తెలిపారు. పోనీ అంత వెచ్చించినప్పటికీ రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేశారా అంటే అది లేదని, ఎక్కడో వీధి చివర ఉంటే అక్కడకు వెళ్లి కార్డుదారులు వేచి ఉండి సరుకులను తెచ్చుకోవాల్సి వచ్చేదని తెలిపారు. పాత పద్ధతి లోనే రేషన్ డిపోల ద్వారా సరుకుల పంపిణీకి తెరతీసారని ఇది సంతోషించదగ్గ విషయం అని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి నారా లోకేష్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలి



(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు. ఆదివారంలోనూ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరి వాహనం కోసం పనులు మానుకొని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదన్నారు. దివ్యాంగులు 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్రతి నెల 5వ తేదీ లోపల సరుకులు ఇళ్ల వద్దకే సరఫరా, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్‌కుమార్ రేషన్ డీలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య, ఏఎంసి చైర్ పర్సన్ మన్నం రాజేశ్వరి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడక స్వాములు, టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి, రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, కె.గంగాధర్,జి. సుబ్బారావు, పి. వెంకట్రావు, యోగయ్య శేషయ్య, జి పార్వతి మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన అధికారులు, నాయకులు





పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో బియ్యం, నిత్యవసర వస్తువులను లబ్ధిదారులకు ఆది వారం అధికారులు, నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ గత వైసిపి పాలనలో ఇంటింటికి నిత్యవసర వస్తువులు అంటూ రేషన్ బండ్లు పెట్టి, రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి నాయకులు జోబులు నింపుకున్నారని ఆరోపించారు. అక్రమ రేషన్ బియ్యాన్ని అరికట్టేందుకు టిడిపి ప్రభుత్వం రేషన్ డీలర్ ద్వారా ఇత్యవసర వస్తువులు పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. నగర పంచాయతీ పరిధి లోని కాటూరి వారి పాలెం గ్రామంలో తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్ మండల తెలుగు యువత కార్యదర్శి పోఫూరి నరేష్ బాబులు రేషన్ షాపును పునః ప్రారంభించారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 నుండి 1990-91వరకు చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మహోత్సవం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వృత్తిపరంగా స్థిరపడిన పూర్వవిద్యార్థులు అందరూ కలిసి ఒకరినొకరు పరిచయాలు చేసుకుని ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యను బోధించిన పలువురు ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా వివిధరంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఒకేచోట కలిసేలా పూర్వవిద్యార్థులను సమన్వయం చేసిన పూర్వవిద్యార్థి మారంరెడ్డి చైతన్యరెడ్డి, పలువురి కృషికి అభినందనలు తెలుపుతున్నట్లు ఇలాంటి సమావేశాలు నిర్వహించుకుని పాఠశాల అభివృద్ధికి సమాజాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా



ఆత్మీయ సమ్మేళనం వచ్చిన పూర్వవిద్యార్థులకు ప్రముఖ టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి





**- సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్-**

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవ రాజు గట్టు శ్రీ కాశినాయన ఆశ్రమం సమీపంలో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా వెళ్తున్న వాహన చోదకులకు అవగాహన కల్పిస్తూ చలానాలు విధించారు. అదేవిధంగా ఈ చలానా ఫైన్ 125 బిఎన్ఎస్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడపడం నేరమని, మీ ప్రాణాలకు కూడా రక్షణగా ఉండే హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. సరుకు రవాణా వాహనాలలో ప్యాసింజర్ తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది సిబ్బంది ఉన్నారు.

## ప్రజల తీర్పును వెన్నుపోటు అనడం సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి)

**ఉచితగ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం**

అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ క్రింద కేంద్ర ప్రభుత్వ ఇచ్చే మొత్తంతో కలిపి 20 వేల రూపాయలు, విద్యార్దులు కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్.సి, బిసి లబ్దిదారులకు మూడు లక్షల రూపాయలు, ఎస్.టి లబ్దిదారులకు మూడు లక్షల 25 వేలు, ఓసి లకు రెండు లక్షల 50వేలు ఇంటి నిర్మాణానికి ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. పొగాకు రైతులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేసున్నదన్నారు. కానీ వైసీపీకి 11మంది ఎమ్మెల్యేలు మిగిలారని చెప్పుకు నేందుకే నిరసనలు చేస్తున్నారని అన్నారు.జగన్ తన తీరు మార్చుకోకపోతే ఆ 11మంది కూడా మిగలరని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసిన ఘనత జగన్‌ది

(మొదటిపేజీ తరువాయి)

మర్చిపోకుండా తమ పార్టీ ఉనికి కాపాడుకునేందుకు, చేజారుతున్న వైసీపీ నేతలను నిలబెట్టుకునే ప్రయత్నం ఈ నిరసన కార్యక్రమం అన్నారు. ఏడాదిగా ఎన్డీఏ కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలలో ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ, సూపర్ సిక్స్ హామీల అమలు, అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా అమరావతిని విధ్వంసం చేసి, పోలవరాన్ని పట్టించుకోని ఐదేళ్ల పాలన చూసాం. మన ఏడాది పాలనలో రాజధాని అమరావతిలో 6వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు పడుతున్న నిరంతర కృషిని మనం స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధివైపు అడుగులు వేద్దాం. జగన్‌రెడ్డి లాంటి నాయకుల విమర్శలను తిప్పికొడదాం. మన మంచి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం అభిమానిద్దాం అని డాక్టర్ లక్ష్మి కోరారు.

## పులి సంచారం అపోహ మాత్రమే

### అక్కడ ఉన్నవి పులి గుర్తులు కావు

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశి నిర్ధారణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కె.వి పాలెం., మువ్వవారి పాలెం., పులికొండ గ్రామాలలో పులి సంచారం అన్నది అపోహ మాత్రమేనని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశి భూషణ్ సూర్య రిపోర్టర్ కు తెలియజేశారు. గత 10 రోజుల నుండి మండల పరిధిలోని గ్రామాలలో పులి సంచరిస్తుందన్న వార్త రేకిస్తున్న తరుణంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశి భూషణ్ సంబంధిత గ్రామాలలో సందర్శించటం జరిగిందన్నారు. గ్రామస్తులు చూపిన పులి అడుగుజాడలను గమనించి, అవి పులి అడుగులు కాదని, పులి సంచరించిన జాడలు కావని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నిర్ధారించారు. సంబంధిత గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు ధైర్యాన్ని నింపారు.

## రేషన్ షాపుల నుండి నిత్యవసరాలు పంపిణీ



సంతమాగులూరు మేజర్ న్యూస్ : ఆదివారం నుండి మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ షాపు డీలర్ల ఇంటి వద్దనే నిత్యవసర సరుకుల పంపిణీని ప్రారంభించారు మండలంలోని ఫతేపురం గ్రామం లో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి, సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు నిత్యవసరాలు పంపిణీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎండీఎస్ వాహనాల ద్వారా పంపిణీ జరిగిందని ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక లబ్ధిదారులు ఇబ్బంది పడ్డారని రేషన్ బియ్యం పక్కదారి పట్టినట్లు విమర్శలు వచ్చిన నేపథ్యంలో రేషన్ డీలర్ల ఇంటి వద్దనే పంపిణీ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపు లబ్ధిదారులు నిత్యవసరాలు రేషన్ షాప్ ల వద్ద తీసుకోవచ్చునని ఆయన తెలిపారు



## రేషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పిట్టలవానిపాలెం, మేనేజర్‌న్యూస్: మండలం లోనీ రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరకులు పంపిణీ ఆదివారం ప్రారంభమైంది. అలకాపురం గ్రామంలోని వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర వస్తువులు అందించారు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ మాఫియాని అరికట్టడానికే కూటమి ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కచ్చితమైన తూకంతో నిత్యవసర సరకులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీని సన్మానించిన రజని



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రిటైర్డ్ అడిషనల్ ఎస్పీని సన్మానించిన సత్సంగ్ సమాజ సేవకురాలు రజని. బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ వద్దగల సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ పదవి విరమణ వేడుకల్లో భాగంగా బి రజని పాల్గొని విఠలేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు.

## రేషన్ షాపులో బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

**- ఎమ్మెల్యే నారాయణరెడ్డి**



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణంలోని 27వ వార్డ్, 23వ వార్డ్, మార్కాపురం మండలంలో దరిమడుగు గ్రామం, తర్లుపాడు మండలంలోని సీతానాగులవరం గ్రామంలోని ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ షాపులలో బియ్యం మొదలగు నిత్యవసర వస్తువులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఇంటింటికి నిత్యవసర వస్తువులు అంటూ రేషన్ బళ్లను పెట్టి ఆ బియ్యాన్ని అక్రమంగా తరలించి వైసిపి నాయకులు సొమ్ము చేసుకున్నారని అన్నారు. గత వైసిపి పాలనలో దాదాపు 1200 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి రేషన్ వాహనాలను తీసివేసి నేరుగా డీలర్లు బియ్యం తదితర వస్తువులు ప్రజలకు అందించే ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రేషన్ షాప్ డీలర్లు, తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# అడిషనల్ ఎస్పీ పదవీ విరమణ వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 40 సంవత్సరాల పోలీస్ సేవకు అంకితమై ఎన్నో అవార్డులు రివార్డులు అందుకొని శాంతి భద్రత పరిరక్షణకు నిరంతరం రక్షకుడిగా పనిచేసి శభాష్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అనే విధంగా తన సేవలను పోలీస్ శాఖకు సేవలందించిన అడిషనల్ ఎస్పీ కి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్. స్థానిక సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టి.పి విఠలేశ్వర్, డిపార్ట్మెంట్ లో ఎవరిని అడిగినా చెప్పే అటువంటి పేరే విఠలేశ్వర్ అని ఎమ్మెల్యే అన్నారు. రిటైర్మెంట్ జీవితం ఆనందంగా ఆధ్యాత్మికంగా గడపాలని అన్నారు. అనంతరం విన్నకోట సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణే దైవ స్వరూపంగా మలుచుకుని, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎంత కాలం పని చేశామన్నది కాదని, ఎలా పని చేశామనేదే ప్రధానమని పోలీసు డిపార్ట్ మెంట్ లో నిబద్ధతకు కట్టుబడి పని చేయడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. తన వృత్తిలో న్యాయ పథంలో నడిచి ఆదర్శంగా నిలిచారని సేవకు శిరోమణిగా, పట్టుదలకు ప్రతిరూపంగా నిస్వార్థంగా సేవ చేసిన ఘనత విఠలేశ్వర్ దే అని చెప్పారు. పోలీసు ఖాకీలో గౌరవం నింపారని తెలిపారు. విశ్రాంత జీవితాన్ని కూడా ప్రజా సేవ కోసం వెచ్చించాలను కోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విఠలేశ్వర రావు కి పదవీ విరమణ అనేది వారి వృత్తికి మాత్రమే కానీ ఆయనకు కాదు వృత్తికి రిటైర్మెంట్ ఇవ్వకమునుపే ప్రవృత్తిని ఎంచుకొన్నారు. ప్రవృత్తి ఆధ్యాత్మికత ఇక నుండి అయన చాలా బిజీ గా ఆధ్యాత్మిక పనులలో ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకుంటూ, ఆధ్యాత్మిక శక్తి ని ఇవ్వాలని ఆ దేవుని కోరుకుంటూ, ఆయనకు పుస్తకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ నారాయణ, సిఐడి డిఎస్పి లక్ష్మయ్య, పట్టణ సీఐ రాంబాబు, తదితర పోలీస్ అధికారులు, అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు, లాయర్ వినుకోట సత్యప్రసాద్, కాకి రమేష్, జనసేన నాయకులు, వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ: ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: లబ్ధిదారులకు ప్రత్యేక ఏర్పాట్లతో పారదర్శంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మన షాపు-మన రేషన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో రేషన్ దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు నిత్యవసర సరుకులు అందక ఇబ్బందులు పడ్డారన్నారు. ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేసే వారని, అనేకమంది వృద్ధుల ప్రాణాలను బలిగొన్నారని పేర్కొన్నారు. వాహనాలను ఏర్పాటు చేసి ఇంటివద్దకే రేషన్ పంపిణీ అంటూ ఆ సందర్భంలో లబ్ధిదారులు లేకపోతే సంబంధించిన సరుకులను బ్లాక్ మార్కెట్ చేసి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల బాధలను గుర్తించిన దన ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతినెలా 15 రోజులు పాటు లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సమీక్షలు నిర్వహించి విధానాన్ని ముందుకు నడుపుతామన్నారు. వృద్ధులు, వికలాంగులకు స్వయంగా డీలర్ ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాత పద్ధతి అమలు విషయంలో ఎలాంటి తేడాలు వచ్చినా డీలర్లను కానీ అధికారులను కానీ సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ బాబు, దండే సుబ్బారావు,టి. శివారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,జి భాను గంగాధర్, అమిశెట్టి కిషోర్,జనసేన వూసా రాజేష్,తహసిల్దార్ సుశీల,దాది లక్ష్మణరావు, షేక్ అనీఫ్,దొప్పలపూడి సుధాకర్, రేషన్ షాపుల డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 1 నుండి 15 వరకు రేషన్ సరుకులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ రోడ్, పాతూరు, దేవాంగనగర్, ఇందిరా కాలనీ, శంఖవరం, మాచవరం తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా లబ్ధిదారులకు రేషన్‌ను పంపిణీ చేస్తూ సామాన్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి పాత విధానానుసారం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం అమలు చేసిన మొబైల్ వాహనాల విధానం వల్ల పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రెండు పూటలా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయనుందని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, నజీముద్దీన్, లక్ష్మయ్య, వాజిదా, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపు దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతా నాగులవరం గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. రేషన్ పక్కదారి పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాలలోనే రేషన్ పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నారాయణరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో రేషన్ పంపిణీలో ఎన్నో అక్రమాలు జరిగాయని వాటన్నిటికీ చెక్పెట్టే, విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంటి వద్ద రేషన్ ఇస్తామని చెప్పి రేషన్ బండి వాడు బండి ఆపినచోటే వచ్చి తీసుకోవాలని చెప్పి ఒకవేళ తెచ్చే వారిని చెబితే దుర్భాషలాడే పరిస్థితితో పాటు కేసులు పెట్టేవరకు కూడా వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక అధికారు లతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన తహసీల్దార్ శాంతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రేషన్ 15వ షాపు ప్రారంభించిన తాసిల్దార్ కిన్నెర శాంతి పంపిణీలో తెలుగుదేశం రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి మురళివెంకట మురళి కలిసి ప్రారంభించారు. బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసేలా ఇకపై రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో బియ్యం, పంచ దారతో పాటు కందిపప్పు, అవసరమైన సమయాల్లో ఇతర నిత్యావసరాలు కూడా రాయితీపై అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమనీ అన్నారు. రోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోలన్నీ తెరిచే ఉంటా యన్నారు. రేషన్ కార్డుదారులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభం చేస్తున్న రేషన్ షాప్ ల వద్దే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం జిల్లెల్లమూడి, బాపట్ల పట్టణం 1వ వార్డు బేతని కాలనీ, కర్లపాలెం మండలం పేరలి గ్రామం, పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిట్టలవానిపాలెం



మండలం ఖాజీపాలెం గ్రామంలో ?దివ్యాంగులు, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇకపై నెలలో 15 రోజులపాటు రోజు రెండు పూటల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుంది అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి,ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది అన్నారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం గం.8.ల నుండి మధ్యాహ్నం గం.12.ల వరకు అలాగే సాయంత్రం గం.4.ల నుండి రాత్రి గం.8.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నామని అన్నారు.దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది. అంతే కాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఈ సదుపాయాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు. రేషన్ సరుకులు పంపిణీ అత్యంత పార దర్శకం గా నిర్వహించాలి అని, రేషన్ డీలర్లకు, నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రేషన్ పంపిణీలో అక్రమాలు జరిగితే కఠినచర్యలు: తహసీల్దార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రేషన్ సరుకుల పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని శీలం వారిపల్లె, సీ.ఎస్.పురంలోని నాలుగు షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేలి ముద్రల యంత్రం సర్వర్ పంపిణీ గురించి డీలర్లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ డీలర్లు వినియోగ దారులకు రేషన్ సక్ర్రమంగా పంపిణీ చేయాలని అదేవిధంగా డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సర్వర్ సమస్యలు ఉన్న యెడల వెంటనే తెలపా లని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డీలర్లు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులోని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావులూరి నారాయణస్వామి చౌదరిలకు సంబంధించి నాలుగవ రేషన్ దుకాణాన్ని ఆదివారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్



ప్రారంభించారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ, సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం పర్యవేక్షణలో నూతనంగా ఈ రేషన్ దుకాణాన్ని ప్రారంభింప చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుండి 15 రోజులు పాటు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎని మిది గంటల వరకు ఈ దుకాణంలో కార్డుదారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెల్లకార్డు దారులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా కార్డుదారులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ బి.రాజ్యలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణ వంశి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, జిల్లా టిడిపి తెలుగు మహిళ ప్రతినిధి ఆరికట్ల సుమతి, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, సంతనూతలపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టిడిపి తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, టిడిపి నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, మార్పుడి జనార్ధన్, అంజయ్య, చెరుకూరి శ్రీనివాసరావు, ఆర్.వి.సురేష్ బాబు, ఎస్.కె.నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి 'గ్రీన్ లైట్ ఏరియా' కవయిత్రి జ్యోతిష్మతి

అద్దంకి, మేజర్‌న్యూస్: సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా రచయిత వడలి రాధాకృష్ణ రచించిన 'గ్రీన్ లైట్ ఏరియా' ఉపకరిస్తుందని కవయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి అన్నారు. స్థానిక కమతేశ్వరాలయం వద్ద సృజన-రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ సంయుక్తంగా సాహితీ సమావేశం నిర్వహించారు.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించారు.



వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య) జ్యోతిప్రజ్వలన చేశారు.చీరాలకు చెందిన వడలి రాధాకృష్ణ రచించిన కథాసంపుటి గ్రీన్ లైట్ ఏరియా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీన్ని శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. తొలిప్రతిని సాహిత్యవేత్త చెన్నుపాటి రామాంజనేయులు స్వీకరించారు. అన్ని కథల్లోనూ, మానవతావాదం స్ఫురింపజేశారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందుకున్న వడలి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జాతీయ కీర్తి పురస్కారం అందుకున్న నాగినేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, పెద్దినేని సురేంద్రబాబు, ప్రముఖ రక్తదాన ప్రోత్సాహకులు చుండూరి మురళీసుధాకరరావు లను సత్కరించి జ్ఞాపికలు అందించారు.ఆత్మీయ సత్కారం అందుకున్న ప్రముఖులను కె.అనిలకుమారసూరి, షేక్ మహమ్మద్ రఫీ, లక్కరాజు శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సభకు పరిచయం చేశారు. ప్రముఖ కథా రచయిత వడలి రాధాకృష్ణను, ఇతర ప్రముఖులను సత్కరించటం సృజన బాధ్యతగా భావించిందని సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్ అన్నారు. కార్యక్రమంలో కోట అంజమ్మ, కొల్ల భువనేశ్వరి, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, డా.బీరం సుందరరావు, కృష్ణమోహన్, సంకా సుబ్రహ్మణ్యం(బాబుగారు), షేక్ మస్తాన్, రావూరి రంగయ్య, ఊటుకూరి రామకోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, నర్రా శ్రీలక్ష్మి, నిమ్మరాజు నాగేశ్వర రావు, దాసరి లక్ష్మీరాజ్యం, జాగర్లమూడి శివ కుమారి, మస్తాన్ మాస్టారు, రాఘవరెడ్డి, అనంతు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రధానోపాధ్యాయురాలుగా శ్రీదేవి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం మన్నం శ్రీదేవి ప్రధానోపాధ్యాయురాలుగా నూతన బాధ్యతలు స్వీకరించారు, ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలుకుతూ, శాలువా పూలమాలతో అభినందనలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణ అవసరమని, వాటిని విద్యార్థులకు అందే విధంగా కృషి చేస్తానని, అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. అలాగే బేస్తవారిపేట మండలంలో గలిజేరుగుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా కృష్ణారెడ్డి, కొత్తపేట ఇ.లక్ష్మీ సుభాషిని, పందిల్లెపల్లి భారతి, నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్, పి.విజయలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



ఆలయ చైర్మన్ కే.గురుబ్రహ్మం, రికార్డు అసిస్టెంట్ కే.ప్రసాద్ వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా సయ్యద్ యాసిన్ ఎన్నిక

**- సహాయ కార్యదర్శులుగా వజ్రాల సుబ్బారావు, పందిటి మోహన్**

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ఎన్నిక జరిగింది .సయ్యద్ మౌలాలి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమితి సమావేశంలో నూతనంగా 61 మందిని సమితి సభ్యులుగా 21 మంది కార్యవర్గ సభ్యులుగా 3గురు ఆహ్వానితులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కనిగిరి నియోజకవర్గ కార్యదర్శిగా సయ్యద్ యాసిన్ ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సహాయ కార్యదర్శిలుగా పందిటి మోహన్, వజ్రాల సుబ్బారావులను ఎన్నుకున్నారు. ఆదివారం దర్శి చెంచయ్య భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏనుబరీ రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో జరగనున్న రాష్ట్ర మహాసభలను అలాగే జూన్‌లో దరిశిలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అందుకు కనిగిరి నియోజకవర్గ నూతన







కార్యవర్గం సమితి సభ్యులు కృషి చేయాలని జన సమీకరణ జరిపి అత్యధికంగా ఈ కార్యక్రమంలో ప్రజల పాల్గొనే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆరు మండలాల్లోని కనిగిరి నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ సమితి నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు.

## పెన్షన్ పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెం గ్రామనికి చెందిన గోలపాటి సామ్యేల్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గుంటూరు సురక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్నాడు. సామేలు డయాలసిస్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతూ ఉన్నాడు. ప్రస్తుతం అతను గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనడంతో దర్శి నియోజకవర్గం టిడిపి నుంచి అది గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు బొట్లపాలెం పంచాయతీ సెక్రెటరి ఝాన్సీ రాణి ఆదివారం సిబ్బంది కలసి వెళ్లి పింఛన్ అందచేశారు. వ్యయ ప్రయాసాలకు కోర్చి గుంటూరు వెళ్లి పెన్షన్ అందచేసిన పంచాయతీ కార్యదర్శి ఝాన్సీరాణిని పలువురు అభినందించారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రేషన్ షాప్‌ను ప్రారంభించిన తహసీల్దార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీపున: ప్రారంభమును ఆదివారం ఉదయం కోటగడ్డ సచివాలయ పరిధిలో బ్రిటన్ స్ట్రీట్ గర్రె సరస్వతి చౌక ధరల దుకాణం వద్ద గిద్దలూరు తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.బాలయ్య, జడ్పిటిసి బుడతా మధు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలీశ్వరయ్య, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రామ్ నారాయణ రెడ్డి, వీఆర్వో వైపి రంగయ్య, కౌన్సిలర్ లొక్కు రమేష్, రెవెన్యూ శాఖ సిబ్బంది, వీఆర్వోలు, వార్డు కౌన్సిలర్లు టిడిపి వార్డు ఇన్చార్జులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు నాడు పండ్లు వితరణ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ, అల్లూరు. ప్రెసిడెంట్ షేక్ ఫజల్ రహమాన్ పుట్టినరోజు సందర్భంగా సొసైటీ తరఫున హెల్త్ కేర్ మెడికల్స్ అల్లూరు, నిజాంపట్నం, బావోజీ పాలెం లోను, గుడులు, మసీదులు చర్చిలలో వృద్ధులకు, దివ్యాంగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ ఫజల్ రెహమాన్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ తన పుట్టిన రోజున సుమారుగా 300 మందికి పండ్లు పంపిణీ చేసే అదృష్టం కలగటం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయుటకు మీ అందరి సహకారం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ శ్రీనివాస్ జి స్వామి కోశాధికారి జి. శ్రీ హర్ష, గోపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు, హెల్త్ కేర్ మెడికల్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చిన నూతన గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు కొత్తగా బదిలీలపై రావడం జరిగింది. వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌కు దొనకొండ మండలం కొచ్చర్లకోట నుండి దేవరకొండ సరోజిని, పందిళ్ళపల్లి హైస్కూల్‌కు త్రిపురాంతకం మండలం గొల్లపల్లి నుండి తలమల దీప్తి, అక్కయ్యపాలెం హైస్కూల్‌కు కారంచేడు మండలం యర్రంవారిపాలెం నుండి జెల్లి శేఖర్ బాబు, కటారివారిపాలెం హైస్కూలుకు కారంచేడు మండలం కుంకలమర్రు నుండి కొత్త పద్మావతి బదిలీలపై వచ్చి ఈరోజు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారిని అభినందించడం జరిగింది.





# పాఠశాల నిర్వహణలో బోధనేతర సిబ్బంది కీలక పాత్ర





మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది. అందులో యేరువ వెంకట కృష్ణారెడ్డి లాంటి వారు అరుదైన వారు. శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన రికార్డు సహాయకులు ఏరువ వెంకట కృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో భోదనేతర సిబ్బంది పాత్ర చాలా కీలకమైంది అని అందునా వై.వి.కృష్ణారెడ్డి చాలా సున్నితమైన, విశాల దృక్పథం, నిజాయితీ, నిబద్ధతత కలిగి పాఠశాలను బలోపేతం చేయడంలో వారు చూపిన చొరవ శ్లాఘనీయమని తన కుటుంబం ఈనాటి సమాజానికి ఆదర్శం అని తనతో వారికి వారి కుటుంబానికి ఉన్న అనుబంధం ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు ఏరువ కృష్ణారెడ్డి సేవలను, వ్యక్తిత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏరువ బూపాల్ రెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వై.వెంకట రామిరెడ్డి, వై.సత్యనారాయణ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, జి.యల్ రమేష్ తదితర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైసీపీ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన జరగనున్న వెన్నుపోటు నిరసన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వైసిపి నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదైనా కూటమి సర్కార్ వాటిని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చి కూటమి సర్కార్ వెన్నుపోటు పొడవడం అవుతు ందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలోని జూన్ 4వ తేదీన వెన్నుపోటు నిరసన కార్యక్రమం చేపట్టాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. చంద్రబాబును నమ్మి దగాపడ్డ రాష్ట్ర ప్రజలంతా వైసిపి పిలుపునిచ్చిన ఈ వెన్నుపోటు నిరసన కార్యక్ర మంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అన్నా రాంబాబు ఆధ్వ ర్యంలో జరిగే ఈ వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో మార్కాపురం పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అప్పుడే చంద్రబాబుకు ప్రజల యొక్క నిరసన ఏమిటో తెలియ వస్తుందని తెలిపారు. లేకపోతే ప్రజలను తాను ఇంకా నమ్మించవచ్చని భావించి చంద్రబాబు మరింత వెన్నుపోటు పొడిచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు తన తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన శాస్తి చెబుతామని ఈ వెన్నుపోటు నిరసన కార్యక్రమం ద్వారా తెలియజేయాలని ఆయన రాష్ట్ర ప్రజలను కోరారు.



## రేషన్ షాపు ప్రారంభించిన మహమ్మద్ అఫ్జల్

పిట్టలవానిపాలెం, మేనేజర్‌న్యూస్: మండలంలోనీ రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరకులు పంపిణీ ఆదివారం ప్రారంభమైంది. ఛందోలులోని రేషన్ షాపును టీడీపీ మండల అధ్యక్షుడు యండి.అఫ్జల్ ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కచ్చితమైన తూకంతో నిత్యవసర సరకులు పంపిణీ చేయాలని అఫ్జల్ డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఖాసీం, డి సీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్,ఛందోలు టీడీపీ గ్రామపార్టీ ప్రెసిడెంట్ రజాక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోనూ నంది అవార్డులు ప్రకటించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం ప్రజాగాయకుడు గద్దర్ పేరుతో సినిమాలకు అవార్డులను ప్రకటించినప్పటికీ ఆంధ్రలో నంది అవా ర్డుల ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరమని మా- ఏపి( మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ ,ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్) వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక పటేల్ నగర్ లోని సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ లో ఆదివారం జరి గిన అదనపు ఎస్పీ విఠలేశ్వర్ పదవీ విరమణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడుతు 2014 నుండి 2024 వరకు ఆంధ్ర ప్రదేశ్ లో నిలిచిపోయిన నంది అవార్డులను ప్రకటిం చడానికి విధి విధా నాల అమలులో అలసత్వం తగదన్నారు. తెలంగాణ ప్రభుత్వం జయసుధ జ్యూరీ చైర్మన్ గా మురళీమోహన్ మరోకమిటీకి చైర్మన్ గా ఇప్పటి వరకు నిలిచిపోయిన అవార్డులను ప్రకటించి సినీపరిశ్రమలో పదేళ్ళుగా నెలకొన్న నిశ్శబ్దానికి తెరదించా రన్నారు. రాజకీయా లకు అతీ తంగా తక్షణమే ఆంధ్రాలో జ్యూరిని నియమించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి మనవి చేశారు. సినీ రంగా నికి విశిష్ట సేవలందించిన ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర రావు, కృష్ణ, శోభన్ బాబు, రామానాయుడు, దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్‌ల పేరిట ప్రత్యేక అవార్డులను అర్హతగల సినీ ప్రముఖు లకు అందజేయాలని ప్రతిపాదిస్తున్నట్లు దిలీప్ రాజా సూచించారు. తద్వారా మరణించిన సిని మా పెద్దలకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సము చిత గౌరవం ఇచ్చినట్లవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, సినిమాటోగ్రఫీ మంత్రులను స్వయంగా కలిసి అభ్యర్థి స్థామని ఆయన తెలిపారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సెంటర్ వద్ద చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట చందోల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్తు అంతరాయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని చందోలు గ్రామం లో కరెంటు తీగలకు అడ్డంగా వున్న చెట్టు కొమ్మలు తొలగింపు కార్యక్రమం ఉన్నందున నేడు ఉదయం 7.00 గం నుండి 12.00 గం ల వరకు కరెంటు ఆపటం జరుగుతుందని దయచేసి చందోలు గ్రామ ప్రజలు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ కే చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## రేషన్ బియ్యం, నిత్యావసరకులు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కె.కొత్తపల్లి గ్రామం నందు రేషన్ దుకాణాలతో పారదర్శక ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక ధరల రేషన్ దుకాణం ప్రారంభించి, కార్డుదారులకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఐతా సుబ్బిశెట్టి, ఇ.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, గ్రామ రెవిన్యూ అధికారి బాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి అండగా టిడిపి

## సేవలపై నమ్మకాన్ని పెంపొందించే నిర్ణయం

## పామూరులో రేషన్‌షాపులను ప్రారంభించిన పువ్వాడి వెంకటేశ్వర్లు





పామూరు, మేజర్‌న్యూస్: పౌరుల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసిందని పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరులో రేషన్ షాపుల్లో నేరుగా సరుకుల పంపిణీ విధానాన్ని ఆదివారం పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రేషన్ సరుకులను నేరుగా షాపుల్లోనే పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులకు అసలు లబ్ధి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఈవి రమణారావు, టిడిపి నేతలు అడుసమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, మార్నేని రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, దయండే శివశంకర్, మద్దిశెట్టి రమాదేవి, కల్లూరి తిరుపతయ్య, దర్శి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మండల విశ్వబ్రాహ్మణ సంఘ నూతన అధ్యక్షులుగా మచ్చా వెంకటేశ్వర్లు



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా మచ్చా వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండలంలోని రేణంగివరం వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో సంఘ సభ్యులంతా కలసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మచ్చా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్, కోశాధికారిగా రావినూతల శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘఅధ్యక్షులు కడాలి జగదీశ్ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులంతా విశ్వబ్రాహ్మణ సంఘ అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. జిల్లా సంఘం నుండి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మునగంటి నరసింహ చారి, కోశాధికారి మచ్చా సుధాకర్, ఉపాధ్యక్షులు మణికేశ్వరం మధు, గుంటుపల్లి బ్రహ్మం, కొండముది బాపూజీ, అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ పామర్తి శ్రీనివాసరావు, మచ్చా శేషాచారి, కాజన అప్పయ్య, తక్కెళ్ళ పాటి రామకృష్ణ, ఉండవల్లి బ్రహ్మయ్య, కొండముది ఆంజనేయులు, మురికిపూడి ఓంకార శర్మ పలువురు సంఘీయులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో "కృష్ణ మనోహర్"కు పద్మశాలి ప్రతిభా పురస్కారం 2025

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పదవ తరగతిలో 593/600 మార్కులు సాధించిన చీమకుర్తి చేనేత కుటుంబానికి చెందిన విద్యార్థి "శీలం వెంకటకృష్ణ మనోహర్ "పద్మశాలి ప్రతిభా పురస్కారం 2025ను అందుకున్నారు. స్థానిక భావన రుషి స్వామి కళ్యాణ మండపంలో చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తృతీయ ప్రతిభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శీలం వెంకట కృష్ణ మనోహర్ కు పిడబ్ల్యుడి పి డి పి విద్యాసాగర్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలకృష్ణ, జిల్లా చేనేత సొసైటీ అధికారి అనుముల వెంకటేశ్వర్లు చేతుల చేతులమీదుగా విద్యార్థి వెంకట కృష్ణ మనోహర్ ప్రతిభా పురస్కారంతోపాటు నగదు ప్రోత్సాహం, మేమంట్‌తో ఘనంగా సన్మానించారు. చీమకుర్తి పట్టణంలో చేనేత కుటుంబానికి చెందిన టీ షాప్ యజమాని శీలం రాజా, తులసి దంపతుల తనయుడు విద్యార్థి శీలం వెంకటకృష్ణమనోహర్ 10వ తరగతిలో 593/600 మార్కులు అత్యధికంగా సాధించి, చేనేత కుటుంబాలలో చీమకుర్తి మండలంలో టాపర్ నిలిచారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి పూర్ణచందర్రావు, దేవస్థాన కమిటీ చైర్మన్ దొంతు వెంకట్రావు, రిటైర్డ్ టీచర్స్ దోమల పుల్లయ్య, దొంతు సోమయ్య, అవ్వారి ఆదినారాయణ, నూకల రాఘవ, ఉపాధ్యాయుడు రమేష్, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 29వ రోజు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి 15 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరైనట్లు పుస్తక పఠనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం

**- టిడిపి నేత బాలకేశవరెడ్డి -**



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్కరికీ రేషన్ దుకాణాల వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేయాలని లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రేషన్ సరుకులు పంపిణీ సందర్భంగా ఆదివారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో రేషన్ పంపిణీని పంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలిముద్రల యంత్రం ధర్మకాటాను పరిశీలించి రేషన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమడసాని బాలకేశవరెడ్డి, నీటిసంఘం చైర్మన్ డి.మోహనరెడ్డి, పి.నారాయణరావు, ఏ.చిన్న కేశవరెడ్డి, పియంసి చైర్మన్ చినకాశయ్య, పలువురు స్థానికులు, వినియోగదారులు ఉన్నారు.

## అంకాలమ్మ తిరునాళ్లలో ఎడ్ల పందేలు ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం ముండ్లపాడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవాన్ని గ్రామప్రజలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తిరునాళ్ల సందర్భంగా దేవస్థానం వద్ద మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటుచేశారు. సుమారు 2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆరుపళ్ల విభాగం ఎద్దుల బండలాగుడు పందెంను టీడీపీ నాయకులు చేరెడ్డి జయరాం రెడ్డి, కర్ణాటి రామసుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో 9 జతల ఎద్దుల కాండ్లు పాల్గొన్నాయి. వీరిలో మొదటి బహుమతి రూ.30వేలు, బి చంద్రశేఖర్ రెడ్డి పాతపాడు గ్రామం ఎడ్ల జత కైవసం చేసుకోగా, రెండవ బహుమతి రూ.25వేలు వేగినాటి ఓసూరారెడ్డి, ఖాజీపురం గ్రామ ఎడ్ల జత గెలుపొందింది. ముండ్లపాడు గ్రామంలో జరుగిన అంకాలమ్మ అమ్మవారి ఉత్సవంలో టీడీపీ నాయకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సైదుపీరా ఖాన్, షేక్ బాషా, మండ్ల రంగనాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియచేశారు.

## అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మరణించిన తన నలుగురి మిత్రులకు 2లక్షల ఆర్థిక చేయూత**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు తమకు విద్యా బోధనలు జీవిత పాఠాలు నేర్పిన తమ గురువులు జె.కృష్ణమూర్తి, కె.గోపాల కృష్ణమూర్తి, కె.సుబ్రహ్మణ్యం, డి.వెంకటేశ్వరరెడ్డి, గోవిందయ్య, కె.అన్విలాషిణి, ఎస్కె యూసఫ్, పి.కోటిమోహన్, ఏ.సుబ్రహ్మణ్యం, వాడేల వెంకట రమణలను పూల మాలతో సాలువతో సత్కరించారు పదో తరగతి చదివిన విద్యార్థులు చాలా కాలం తర్వాత మళ్లీ కలుసుకుంటారు. ఈ సమ్మేళనాల్లో, స్నేహితులు తమ గత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరితో ఒకరు నవ్వుతూ, సరదాగా గడిపారు అనంతరం తన బాల్య మిత్రులు అయిన మాలపాటి వెంకటేశ్వర రెడ్డి, తిరుమల రెడ్డి శ్రీనివాసరెడ్డి, తాడి భూపాల్‌రెడ్డి, రవి కుమార్ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 50 వేలు చొప్పున మొత్తం రెండు లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించారు కష్టకాలంలో తన మిత్రులకు అండగా నిలిచినందుకు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్ బాబు, స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు గోసు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నతాంజలికి శుభాకాంక్షలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ప్రమోషన్లలో పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులు నియమించబడ్డారు. బాపట్ల జిల్లా రేపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీగా పనిచేస్తున్నటువంటి పల్లెకోన శ్యామ్ ప్రసన్నతాంజలి పదోన్నతి మీద బదిలీ పొంది పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా నియమితులయ్యారు. వారు జూన్ ఒకటో తేదీన తమ విధులలో చేరారు. ఈసందర్భంగా ఇప్పటివరకు పాఠశాలకు ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నటువంటి ఎస్.అనసూయ దేవి పాఠశాలలోనికి వారికి స్వాగతం తెలియజేస్తూ బాధ్యతలు అప్పగించారు. నూతన ప్రధానోపాధ్యాయురాలికి సిబ్బంది చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.నాగమూర్తి, హెచ్.రామా నాయక్, కే.ఆవులయ్య, ఎస్.నాయబ్, రసూల్, షేక్ అక్బర్ బాషా, ధూపాటి మధు, టి.సౌమ్య, జడ్జ్ సౌజన్య పాల్గొన్నారు.

## రేషన్ దుకాణం ప్రారంభం



బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపులను బల్లికురవ మండల సీనియర్ నాయకులు మల్లినేడి గోవిందరావు, తహసీల్దార్ రవి నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే నిత్యావసర వస్తువులు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఎటువంటి హడావుడి పడకుండా నెలలో 15 రోజుల్లో తమ వీలును బట్టి రేషన్ తీసుకోవచ్చని అన్నారు. రేషన్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం పేదవారి కోసం రేషన్ షాపులను ఎంతో ప్రతిష్టంగా చేపట్టిందని రేషన్ డీలర్లు అందరూ తూనికలు, కొలతల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పంపిణీ చేయాలని సూచించారు.





# వైసీపీ హయాంలో రేషన్ వాహనం ఎప్పుడొస్తుందో తెలియని దుస్థితి

**నేడు ప్రతి నెలా 1 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లోనే సరుకులు పంపిణీ**

**వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం, జూన్ 01 : రేషన్ పంపిణీలో పేదలకు ఇబ్బందులు కలుగకుండా పారదర్శకంగా, ఎలాంటి విమర్శలకు తావు లేకుండా రేషన్ అందించదమే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం, కొండపి మండలం కె.ఉప్పాలపాడులో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించి, రేషన్ ను ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి ఎండియూ వాహనాలు ఇంటికి పోకుండా వీధిలో ఒక చోట ఉంచి రేషన్ ఇవ్వడం జరిగేదని, వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపులను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుండి 12గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోలో నిత్యావసర సరుకుల తీసుకోవచ్చన్నారు. ప్రస్తుతం బియ్యం, పంచధార ఇస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చు 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భవిషత్తులో రేషన్ షాపులను సూపర్ మార్కెట్‌లగా మార్చి నాణ్యమైన నిత్యావసర సరుకులను పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఉండగా, ప్రకాశం జిల్లాలో 6 లక్షల 61 వేల 206 కార్డులు ఉన్నాయన్నారు. కొండపి నియోజక వర్గంలో 92,257 కార్డులు కలవని, ఈ గ్రామంలో 617 రేషన్‌కార్డు దారులు ఉన్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం బయట నుండి కేజీ రూ.45.50లకు బియ్యంను కొనుగోలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పంచాదారు కేజీ 49.50లకు కొనుగోలు చేసి ఏఏవైకార్డుదారులకు కేజీరూ.13.50లకు,




పిహెచ్‌హెచ్‌కార్డు వారికి అర్ధ కేజీ 17రూపాయలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను నెరవేరుస్తూ ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. హామీల్లో భాగంగా పింఛన్‌ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదన్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ క్రింద కేంద్ర ప్రభుత్వ ఇచ్చే మొత్తంతో కలిపి 20 వేల రూపాయలు, విద్యార్థులు కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్.సి, బిసి లబ్దిదారులకు మూడు లక్షల రూపాయలు, ఎస్.టి లబ్దిదారులకు మూడు లక్షల 25 వేలు, ఓసి లకు రెండు లక్షల 50 వేలు ఇంటి నిర్మాణానికి ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ నెలకు 4వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. దివ్యాంగులకు 6వేల నుండి 15వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. పొగాకు రైతులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ ఒక్క సంవత్సరం లోనే తూర్పు నాయుడు పాలెం గ్రామంలో 14 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అనంతరం తూర్పు నాయుడు పాలెం ఎస్.సి కాలనీ,ఓల్డ్ ఎస్ సి కాలనీలో 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల కు, సైడు కాలువలకు మంత్రి శంఖుస్థాపన చేసి మొక్కను నాటారు.

# "పవర్" సేవింగ్ సామాగ్రికి భారీగా నిధులు



**సిఎస్ఆర్ నిధులతో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్స్**

**పలు హాస్టల్స్, పంచాయతీ భవనాలకు కేటాయింపు**

**నియోజకవర్గానికి 195 ట్యూబ్ లైట్స్, 195 ఫ్యాన్లు**

**మంత్రి గొట్టిపాటికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో పవర్ సేవ్ సామాగ్రి కి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో పర్చూరు నియోజకవర్గంలోని పలు ఎస్సీ, ఎస్టి, బిసి హాస్టల్‌కు, పలు గురుకులాలకు విద్యుత్ పవర్ సేవింగ్ గురుకులాలు, పంచాయతీ భవనాలకు ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు సమకూర్చేందుకు నిధులు విడుదల చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 195 ఫ్యాన్లు, 195 ట్యూబ్లైట్లను ఏర్పాటు చేయనున్నారు.

**విద్యుత్ సామాగ్రి ఇలా**

వలపర్ల ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, మార్టూరు ఎస్సీ గర్ల్స్ హాస్టల్, మార్టూరు పంచాయతీ ఆఫీస్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ పర్చూరు, పర్చూరు పంచాయతీ ఆఫీస్, ఏపీ సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్ చెరుకూరు, ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉప్పుటూరు, నాగులపాలెం గురుకులం, యద్దనపూడి గురుకులం, యద్దనపూడి పంచాయతీ ఆఫీస్, ఇసుక దర్శి మండల పరిషత్ హై స్కూల్, చిన్నగంజాం పంచాయతీ ఆఫీస్, ఇంకొల్లు బిసి బాయ్స్ హాస్టల్, ఇంకొల్లు పంచాయతీ ఆఫీస్, చిన్నగంజాం బిసి గర్ల్స్ హాస్టల్, ఇంకొల్లు ఎస్సీ బాయ్స్ హాస్టల్, ఇంకొల్లు బిసి బాయ్స్ హాస్టల్ కు ఫ్యాన్లు ట్యూబ్ లైట్ ఏర్పాటు చేయనున్నారు.

**మంత్రికి ధన్యవాదాలు**

"కార్పొరేట్ సామాజిక బాధ్యత" (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలి) నిధులతో ఖర్చులు నియోజకవర్గంలో విద్యార్థుల అవసరాల కోసం కోసం, పలు పంచాయతీలలో మెరుగైన విద్యుత్ వసతులు కల్పించేందుకు కృషి చేసిన విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ మంత్రి "శిద్దా" రాఘవరావు దంపతులచే డాక్టర్ మద్దాళి దంపతులకు ఘన సత్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:రాష్ట్ర మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా రాఘవరావు ధర్మపత్ని లక్ష్మీ పద్మావతిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా గౌరవ పురస్కార వేడుకలను చీమకుర్తి పట్టణంలోని హరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాలకు పైగా చీమకుర్తి పట్టణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థలను డాక్టర్ మద్దాళి మాధవరావు స్థాపించి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, వివిధ రాష్ట్రాలలో గౌరవ డాక్టరేట్లను సాధించి, కళల మీద ఉన్న మక్కువతో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద స్వర్గీయ ఘంటసాల విగ్రహం, దాని ప్రక్కనే గానగంధరుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాలను స్థాపించి కళల మీద ఉన్న మక్కువను చాటుకున్నారు. నేటి యువత డాక్టర్ మద్దాళి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ధర్మపత్ని లక్ష్మీ పద్మావతి చేతులమీదుగా డాక్టర్ మద్దాళి మాధవరావు ధర్మపత్ని అంజనీ దేవి దంపతులకు నూతన వస్త్రములు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు,

సూర్య www.suryaa.com


# స్వచ్ఛమైన భూమిని భావితరాలకు అందిద్దాం

రేపల్లె, మేజర్‌న్యూస్: స్వచ్ఛమైన భూమిని భావితరాలకు అందించే బాధ్యత మనపై ఉందని శ్రీ బయో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ మైక్రోబయాలజీ శాస్త్రవేత్త డా.కె.ఆర్.కె రెడ్డి అన్నారు. మండలంలోని నల్లూరుపాలెం గ్రామంలో శనివారం రాత్రి మట్టే ప్రధానం అనే కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మదులు అధిక మోతాదులో ఉపయోగించడం వలన భూసార సామర్థ్యం తగ్గుతుందన్నారు. రసాయనిక వ్యర్థాల నుంచి భూమిని రక్షించి భూసారాన్ని పెంచేందుకు రైతులు ప్రోబయోటిక్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మనిషి మనుగడకు, రసాయనిక ఉత్పత్తుల నుండి భూమిని రక్షించేందుకు, పంటల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సూక్ష్మజీవులు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. సూక్ష్మజీవుల వలన మనుషులకు, పంటలకు, కలిగే నష్టం కంటే లాభం ఎక్కువగా ఉంటుందని ఆయన వివరించారు. భూమి మన స్వంతం కాదని, మన సంతతికి అప్పగించాల్సిన విలువైన కానుక అని అన్నారు. భూసారాన్ని పెంచేందుకు రసాయనికాలను తగ్గించి, సహజ పదార్థాలతో




భూమికి తిరిగి జీవం నింపాలని తెలిపారు. మట్టిని కాపాడేందుకు రైతులు మట్టి పరీక్షలు చేయించడంతో పాటు సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలన్నారు. సూక్ష్మజీవాల సమ్మేళనమైన బయోఫర్టిలైజర్ల వాడకాన్ని పెంచడం ద్వారా భూమి స్వచ్ఛతను కాపాడవచ్చన్నారు. మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచటం ద్వారా లాభాదాయకమైన పంటల ఉత్పత్తులను సేకరించవచ్చు తెలిపారు. మట్టిలో జీవాన్ని నింపడం వలన నేలల్లో పోషకాల లభ్యత పెరిగి పంటలు తెగుళ్లను, పురుగులను, తట్టుకునే శక్తి గ్రహిస్తాయన్నారు. సూక్ష్మజీవాల ఉత్పాదనల వలన మొక్కల్లో హార్మోనులు, జీవ ఉత్ప్రేరకాలుగా పెరిగి మంచి పెరుగుదల పూత, కాపుతో దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. బాపట్ల వ్యవసాయ కళాశాల విస్తరణ విభాగాధిపతి డా. ఎం. సురేష్ కుమార్ మాట్లాడుతూ అవసరానికి మించి రసాయనకు ఎరువులు పురుగుమందులు వాడటం వల్ల భూమి గట్టిగా మారి విలువైన సూక్ష్మజీవాలు, వానపాములు నశించి మట్టి జీవ రహితంగా మారుతుందన్నారు. మట్టిలో జీవం పెంచకపోతే కొన్ని సంవత్సరాలలోనే పంటల దిగుబ డుల శక్తి నేలలో తగ్గిపోతుందన్నారు. భూమి మన సొంతం కాదని భావితరాలకు బహుమతి అనే విషయాన్ని ప్రతి రైతు గుర్తుంచుకోవాలన్నారు. మట్టిని సారవంతం చేసి జీవ ఉత్పాదనలైనా శ్రీ బయో వారి ఇండిరూట్స్ ఉపయోగించాలన్నారు. ఇండిరూట్స్ తో పోషకాల లభ్యత పెరుగుతుందన్నారు. హాల్ చెక్ ఉపయోగించటం వలన చౌడు నుండి భూమిని కాపాడుతుందన్నారు. మైకో సిగ్నల్, క్రియ, శ్రీధర లతో పోషకాల లభ్యత తెగుళ్లను తట్టుకునే శక్తి పెరిగి దిగుబడులు పెరుగుతాయని తెలియజేశారు. ప్రతి రైతు సూక్ష్మ క్రిముల సేద్యం పై అవగాహన పెంచుకొని అధిక దిగుబడును సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ బయో వైస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున, జోనల్ మేనేజర్ రామారావు, భూమిత్ర డీలర్ తేజస్విని ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ సాంబశివరావు 150 మంది రైతులు పాల్గొన్నారు.



## రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించండి: తహసీల్దార్ శ్రీచరణ్

అద్దంకి, మేజర్‌న్యూస్: రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని తహసీల్దార్ జీ శ్రీచరణ్ అన్నారు. మండలంలోని చక్రాయపాలెం, బొమ్మనంపాడులో ఆదివారం ఉదయం రేషన్ సరుకుల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్





మాట్లాడుతూ రేషన్ సరకుల పంపిణీలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. 1 నుంచి 15వ తేదీ లోపు సరుకుల పంపిణీ పూర్తిచేయాలన్నారు. వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. దుకాణం వద్దకు వచ్చిన కార్డుదారుల్ని గౌరవించాలని, ఎక్కువ సమయం నిలబడే అవకాశం లేకుండా సాధ్యమైనంత త్వరగా సరుకులు ఇచ్చి పంపాలన్నారు. పట్టణం లోని పలు



వార్డుల్లోని రేషన్ దుకాణాల వద్ద సరుకుల పంపిణీలో తెదేపా, భాజపా, జనసేన నేతలు పాల్గొని ప్రారంభించారు. 12వ వార్డులో తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు, 19వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు, మొహిద్దీన్, ఆయా రేషన్ దుకాణాలను ప్రారంభించి లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు అందించారు.



## శుభకార్యానికి హాజరైన టిడిపి నాయకులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మక్కినేని వారి పాలెం గ్రామంలో జరిగిన శుభకార్యానికి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు హాజరయ్యారు. జమ్మలమడక గ్రామ మాజీ సర్పంచ్ చావా బ్రహ్మయ్య అరుణకుమారి ఇంట్లో దొరికిన శుభకార్యానికి టిడిపి నాయకులు హాజరయ్యారు. సాయి లోకేష్ సాయి సంధిని సాయి నందిని నూతన వస్త్ర వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు గుంటుపల్లి రంగనాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్రావు, బద్రి గోపాల్ రెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి, నిడమానూరు శ్రీను, జిల్లెలమూడి పార్వతి చౌదరి, మానం నరసింహారావు, మలేంపాటి మల్లిఖార్జున రావు, బేతపూడి రామారావు, బోల్లేపల్లి హనుమంతరావు, ఊళ్ళగల్లు సర్పంచ్ పిచ్చయ్య, గుద్దేటి నారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసిలు నాగరాజు, పౌల్ ప్రముఖ న్యాయవాది వీరపనేని రంగా, వడ్లమూడి శీను, దేవినేని కోటేశ్వరావు, వివిధ గ్రామాల చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో కాపలా కార్మికులకు గత వైసిపి ప్రభుత్వంలో విజయవాడ కేంద్రం కార్యాలయంగా కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా ఆసుపత్రి కాపలాకు సిబ్బందిని నియమించుకొని సేవలు అందిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో 12 మంది సెక్యూరిటీ గార్డులను నియమించారు. కూటమి ప్రభుత్వం ప్రక్షాళనలో భాగంగా నూతన సెక్యూరిటీ ఏజెన్సీకి బాధ్యతలు ఇస్తున్నారు అనే సమాచారంతో సెక్యూరిటీ గార్డులు భయాందోళనకు గురవుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న 12 మంది కాను ఆరుగురిని విధుల నుండి తప్పించారని, కొత్తగా ఇద్దరినీ తీసుకొని మొత్తం ఎనిమిది మంది చేత బాధ్యతలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం. వారందరూ సూపరెంటెంట్ సిద్ధార్థ ను కలిసి విధుల కొనసాగింపు పై విన్నవించుకోగా కొత్త ఏజెన్సీ ఇంకా ఏర్పడలేదు అప్పటివరకు మీరు కొనసాగండి అనే ఆదేశాలు చెప్పినప్పటికీ హాజరు పట్టికలో ఎవరి చేత కూడా సంతకాలు చేయించలేదని, అంతా రాజకీయ కోణంలో జరుగుతున్నట్లు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయమై సూపర్నెంట్ సిద్ధార్థ్ ను వివరణ కోరగా ఇప్పుడు ఉన్న సెక్యూరిటీ గార్డులు వారే కొనసాగుతారని త్వరలో ప్రక్షాళన ఉంటుందని తెలిపారు. బ్రతుకుతెరువు కోసం విధులు నిర్వహిస్తున్నామని ఏ రాజకీయ పార్టీతో సంబంధాలు లేవని ఏ ప్రభుత్వం ఉన్నా మా ప్రభుత్వం గా భావించి విధులు నిర్వహిస్తున్నామని కాంట్రాక్టర్లు మారిన ఇదే విధులలో మమ్మల్ని కొనసాగించి మా ఉద్యోగాలకు భద్రత కల్పించాలని విన్నవించుకున్నారు బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చౌక దుకాణం ద్వారా సరుకులు పంపిణీ పునః ప్రారంభ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు రేషన్ డీలర్ పొట్టి శాంత కుమారి. బాపట్ల పట్టణం రైలు పేటలోని గోదావరి వీధిలో ఉన్న 0789043 నెంబర్ గల రేషన్ దుకాణం పునః ప్రారంభించారు. ప్రారం భోత్సవానికి రాష్ట్ర తెదేపా నాయకుడు జిల్లా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది తిరువీధుల శంకర్ ప్రసా ద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫెలో షిప్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఇంటి వద్దకే చౌక బియ్యం పంపిణీ అంటూ వాహనాలు ద్వారా సరఫరా చేస్తూ ప్రజలను అనేక ఇబ్బం దులకు గురి చేశారని. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలు వాహనం కోసం ఎదురు చూడాల్సిన పనిలేదని, కాయ కష్టం చేసుకుని బ్రతికేవారు ఒక పూట పని మానుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా డీలర్ వద్దనే నెలకు 15 రోజులు పాటు ఉదయం సాయంత్రం రెండు పూటలా సరుకులు తీసుకునే సౌకర్యం కల్పించారని వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ గఫూర్, దేవి, పొట్టి రామకృష్ణ, వాకా ప్రభాకర్ అంకమ్మ తది తరులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## విద్యుత్తు మరమ్మత్తుల కొరకు కరెంటు నిలిపివేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: మరమత్తుల కొరకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. సురేష్ బాబు తెలిపారు. ఈనెల 2వ తేదీ అనగా సోమవారం 33/11 కె.వి మండలంలోని అడవులదీవి విద్యుత్ సబ్‌స్టేషన్ సంబంధించిన 11 కె.వి ముక్తేశ్వరాపురం ఫీడర్ మరమ్మత్తులు మరియు కొత్తపాలెం గ్రామపంచాయతీ, ముక్తేశ్వరపురం, తాళ్ల తిప్ప గ్రామాలకు విద్యుత్ మరామత్తుల నిమిత్తం గ్రామాలకు సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎ డి) ఎన్. సురేష్ బాబు తెలియజేశారు.

## 4, 5 తేదీల్లో విద్యార్థులకు పోటీలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: శాఖాగ్రంథాలయం, మార్కాపురం నందు ఆదివారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట, పుస్తకములు చదివించుట, చిత్రలేఖనము, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. ఈనెల మూడవ తేదీన చిత్రలేఖనము పోటీలు నిర్వహించబడును. స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర 4న చేతిరాత పోటీలు, 5న వ్యాసరచన పోటీలు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అంశముపై నిర్వహించబడును. ఈ పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవలసినదిగా తెలియజేయుచున్నాము. వేసవి సెలవలలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు.

## కాలి వంతెన చిద్రమై ప్రజల ఇక్కట్లు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె గ్రామీణ మండలంలోని గంగడి పాలెం వద్ద బ్యాంక్ కెనాల్ మీద ఉన్న కాలి వంతెన మధ్యలో చిద్రమై కొంత భాగం కూలిపోవడంతో స్థానిక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైతులు మత్స్యకారులకు ఈ పెద్ద సమస్యగా మారింది. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు రైతు కూలీలు నిత్యం వంతెనపై రాకపోకలు నిర్వహిస్తుంటారు. కృష్ణా నదిలో చేపల వేటకువెళ్లే మత్స్యకారులకు ఇదే ఆధారం. పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి పరిశీలించి తగిన చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## సామాజిక సేవే భగవంతుని సేవ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక గ్రంథాలయం నందు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయుడైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ అభినందన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మొర్రి పిచ్చయ్యను ఘనంగా సన్మానించిన బ్రహ్మానందాచారి అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక సేవే భగవంతుని సేవని ఉపాధ్యాయుడైన డాక్టర్ పిచ్చయ్య 500 సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని, ఈయన సేవా కార్యక్రమాలు గుర్తించి వీరిని సన్మానించినట్లు తెలిపారు. సన్మాన గ్రహీత డాక్టర్ పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ పరోపకారం ఇదం శరీరం అనే నినాదంతో ప్రతి ఒక్కరు సామాజిక సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రసన్న కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకట రామిరెడ్డి, యువ ప్రగతి అధ్యక్షుడు ఫరూక్, రత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేసవి శిక్షణ తరగతుల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంచారు.

## మానవత్వం చాటుకున్న ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ మాధవప్రసాద్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మానవత్వాన్ని చాటుకుని పలువురి అభినందనలు అందుకున్నారు. వివరాలకు రామాపురం గ్రామానికి చెందిన సుమారు 75 సంవత్సరాల వృద్ధుడు విజయవాడ నగరంలో బెంజిసర్కిల్ ప్రాంతంలో తప్పిపోయి తిరుగుతూ సమీపంలో ఉన్న సెక్యూరిటీ గార్డు కుమార్ దగ్గరికి వెళ్లి మాది పామూరు ప్రాంతం తప్పిపోయినట్లు వృద్ధుడు తెలిపారు. వెంటనే సెక్యూరిటీగార్డు తనకు తెలిసిన మాధవప్రసాద్‌కు ఫోన్ చేసి మీప్రాంతానికి చెందిన ముసలాయన తప్పిపోయి తనదగ్గర ఉన్నట్లు సమాచారం అందించగా వెంటనే మాధవప్రసాద్ బెంజిసర్కిల్ ప్రాంతానికి వెళ్లి వృద్ధుడుని పలకరించి వివరాలు తెలుసుకుని బంధువులకు తెలిపి వృద్ధుని అప్పజెప్పడంతో బంధువులు మానవత్వం చాటుకున్న మాధవప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలుపగా పలువురు అభినందనలు తెలిపారు.

## పేటేరు గ్రామపంచాయతీలో రేషన్ షాపులు ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేషన్ షాపుల ద్వారా రేషన్ అందించడం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని గ్రామ మాజీ సర్పంచ్ డి వి ఎస్ ఆర్ శాస్త్రి అన్నారు. ఆదివారం పేటేరు గ్రామంలో ఉన్న ఐదు రేషన్ షాపులను జిల్లా పరిషత్ రోడ్ లో ఉన్న పి వి వి శాస్త్రి రేషన్ షాపు ను ప్రారంభించి అనంతరం డి వి ఎస్ ఆర్ మాట్లాడుతూ పాత సరుకు పంపిణీ విధానంలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుతం ఎవరికి తీరిన వేళలో వారు రేషన్ షాప్ కి వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చని తెలిపారు. వృద్ధులు వికలాం గులు కు వారు కోరుకున్నచో వారి ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరుకులు ఇవ్వ బడతాయని తెలిపారు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృత ్జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీవి ధనుంజయ రావు, కనికిచెర్ల కిషోర్, ఆరేపల్లి నాగరాజు, మాచర్ల వాసు, గోలి సురేష్, తుళ్లూరు శ్రీనివాస రావు, వి. నరసింహారావు, రేషన్ షాప్ డీలర్లు, వీఆర్వోలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఘాతుకానికి కాలిపోయిన పూరిల్లు



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పురిల్లు దగ్ధమైన సంఘటన కొల్లూరు మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పెసర్లంక గ్రామానికి చెందిన సోమరౌతు వెంకటేశ్వరరావు ఇల్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన ఉపయోగం లేకుండా పోయింది. సుమారు రెండున్నర లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం




తర్లపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగినభారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తన ఉపన్యాసలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని విమర్శిస్తూ ప్రస్తుత భారత ప్రభుత్వం, బిజెపి పార్టీ అనుసరిస్తున్న మత విద్వేషాలను భారత ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్థానంలో అనధికారికంగా మనస్మృతిని అమలు చేయడనికి పూనుకుందని, వీధికి ఒక రౌడీ, ఇంటికొక గూండా తయారవడంతో పాటు నేరస్తులు యదేచ్ఛగా నేరాలకు పాల్పడుతుండటంతో పాటు మహిళలకు రక్షణ లేదని, అంతేకాకుండా గ్రామాలలోని ప్రజల మధ్య కూడా హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య సోదర భావం దెబ్బతిని మత వైషమ్యాలు పెరిగాయని ఇది దేశ ఆర్థిక అభివృద్ధికి విఘాతమని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని దేశవ్యాప్తంగా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక తర్లపాడు వైఎస్ఆర్ విగ్రహానికి సైదాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కైపు వెంకటకృష్ణారెడ్డి, పాలపర్తి విజేష్ రాజ్, మన్నం ప్రసన్నరాజు, షేక్ రెహనాబాను, గోరంట్ల కోటేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వర రెడ్డి, కాకర్లపూడి వేణు, ఇరిగినేని వెంకట నరసయ్య, ఈమని కోటేశ్వరరావు, కె.ఎస్ ప్రసాద్ రావు, దాసరి బాబురావు, షేక్ మహబూబ్ అలీ, షేక్ హుస్సేన్, సయ్యద్ ఇమ్రాన్, షేక్ సుభాని, షేక్ మహమ్మద్ ఇమ్రాన్, కొట్టు వరప్రసాద్ బాబు, ముల్లా జిలాని, షేక్ నాయబ్ రసూల్, వరప్రసాద్అబ్దుల్ రెహమాన్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొనగా షేక్ మహబూబ్ వలి, షేక్ హుస్సేన్ వీరిద్దరూ కలిసి జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ శాలువాలతో తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సైదా నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని ఘనంగా నిర్వహించిన తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్ అలీని దుశ్శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ మండల కేంద్రం తర్లబాడులో వందలాదిమందితో దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది, పార్టీ పథకాలు చేబుని మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండుగలా ప్రారంభమైన రేషన్ పంపిణీ





కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎండియు ఆపరేటర్లను పక్కకు పెట్టి రేషన్ షాపులు ద్వారా తలపెట్టిన రేషన్ పంపిణీ ఆదివారం పండుగల ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని పలు రేషన్ షాపుల వద్ద స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ప్రారంభించడం జరిగింది. అనంతరం తాసిల్దార్‌తో పాటు, ఎన్ఫోర్స్మెంట్ డిటి రాంనారాయణరెడ్డి, స్థానిక రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో మండలంలో ఉన్న 26 రేషన్ షాపులను పరిశీలించి సజావుగా రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బియ్యం, కందిపప్పు, చెక్కరను వినియోగదారులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 60 సంవత్సరాలకు పైబడిన, రేషన్ షాపుల వద్దకు రాలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధుల కోసం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఎన్‌డియు ఆపరేటర్ల ద్వారా రేషన్ పంపిణీ గృహాల వద్దకే జరుగుతున్న తరుణంలో సుస్తావస్థలో ఉన్న డీలర్లు అందరూ ఉత్సాహంగా హుషారుగా తమ షాపులను అలంకరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ ప్రారంభించడం జరిగింది. అనంతరం అధికారులు డీలర్లను ఉద్దేశించి తెలియజేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి చెడ్డ పేరు తీసుకు రాకుండా డీలర్లు అందరూ బాధ్యతగా రేషన్ పంపిణీ చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిష్టతను నిలబెట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, కొమరోలు చెరువు సంఘం అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, వి.వి.శివరామిరెడ్డి, వీఆర్వోలు, డీలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి నెల ఒకటో తేదీన రేషన్ పంపిణీ చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టిడిపి అధికారం వచ్చిన తర్వాత జూన్ నెల నుంచి రేషన్ బియ్యం రేషన్ షాపులోనే పంపిణీ చేయాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జరుగుమల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు డి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలం కేంద్రమైన జరుగుమల్లిలో రేషన్ షాపులో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు డి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి రేషన్ సరుకులు రేషన్ షాపులోనే ఇకనుంచి పంపిణీ చేస్తున్నట్టు ఆయన సందర్భంగా తెలిపారు పార్టీ ఆదేశాల మేరకు రేషన్ షాపులో కేక్ కట్ చేసి రేషన్ బియ్యాన్ని పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రేషన్ షాపులో ప్రతి వినియోగదారునికి ఇబ్బంది కలిగించకుండా రేషన్ పంపిణీ చేయాలని వారితో పాటు అంగన్వాడి స్కూలుకు ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్నం భోజనం కూడా ఈ రేషన్ షాపు నుంచే రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఉమా, హైమావతి, దయామని వర్మ, నందనవనం టిడిపి నాయకుడు కోనూరి సుబ్బారావు, రేషన్ షాప్ నిర్వాహకులు డి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ప్రీ ఖరీఫ్‌పై రైతులకు అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెం, చేరుకుంపాలెం, పోతకామూరు గ్రామాలలో కెవికె, దర్శి శాస్త్రవేత్తల బృందం-2 వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని కె.వి.కె, దర్శి డే నోడల్ ఆఫీసర్ టి.మానస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్‌కు రైతులు ఏవిధంగా శాస్త్రవేత్తల సలహాలతో సన్నదమౌవ్వాలో తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధమం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం.బాల మురళీధర్ నాయక్, వి.ఏ.ఏ, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత టైలరింగ్ శిక్షణ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం బొద్దికూరపాడు గ్రామంలో మే ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు మహిళల టైలరింగ్ శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు ఒంగోలుకు చెందిన గ్రామీణాభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రూడ్ సెట్ )ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు టైలరింగ్ ఏ విధంగా నేర్చుకున్నారు. భవిష్యత్తులో తాము ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడటానికి ఏ విధంగా ఉపయోగించుకుంటారనే విషయంపై ప్రాక్టికల్స్, థియరీ విధానములో ఆదివారం పరీక్ష నిర్వహించి మహిళలందరికీ సర్టిఫికెట్లు, టూల్ కిట్ కెనరా బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవికుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో టైలరింగ్ నేర్చుకున్న 35 మంది మహిళలతో పాటు టైలరింగ్ ఫ్యాకల్టీ కట్టా అరుణ, బాపూజీ, రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పరీక్ష పర్యవేక్షకురాలు, త్రివేణి, సుధీర్, లీలా కృష్ణ , మహేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# రేషన్ దుకాణంను పునః ప్రారంభించిన నారపుశెట్టి పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: రేషన్ షాప్‌లను దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు పునః ప్రారంభించారు. దర్శి పట్టణంలోని 10,12 షాప్‌లను మాజీ ఎమెల్యే పాపారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు, దారుడుఏ రేషన్ దుకాణంలోనైనా, లబ్ధిదారుడు ఎక్కడైనా తీసుకోవచ్చు, అనే ఒక కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిందని, వికలాంగులకి 65 సంవత్సరాలపై బడిన వృద్ధులకి, ఇంటి వద్దకు వెళ్లి అందిస్తారని తెలిపారు. తహసీల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సరుకులు అందేలా చర్యలు తీసుకున్నట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు షాపులన్నీ తెరచి రేషన్ కార్డుదారులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న యాదగిరి వాసు, బిజెపి నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం కూటమి ప్రభుత్వ నాయకులను రేషన్ షాప్ డీలర్లు ఘనంగా సన్మానించారు.







## దొడ్డి చింతల పంచాయతీలో రేషన్ పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల పంచాయతీలో రేషన్ షాప్ వద్దనే నిత్యావసర సరకులు పంపిణీ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ జి.కృష్ణాచైతన్య యాదవ్, గాయం తిరుపతిరెడ్డి, మండల నాయకులు సుబ్బారెడ్డి, బెంజిమెన్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగూర్ యాదవ్, మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, జయరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, చంద్రమౌళి, ఆచారి, బీసీ సెల్ నాయకులు తిరుపతిరెడ్డి, పెద్దలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాంగపురిలో రేషన్‌షాప్‌ను ప్రారంభించిన టిడిపి నేతలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ పంపిణీ విధానంలో భాగంగా రేషన్ దుకాణాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య ఆదేశానుసారం నియోజకవర్గం లో రేషన్ షాప్‌ను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయడంతో ప్రతి ఒక్క లబ్ధిదారునికి సకాలంలో సరుకులు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో డీలర్ కర్ల నిర్మల,సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్, నాసిక శివాజీ, కర్ల గిరీష్, సజ్జా రేణుక కుమార్ తదితర తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## సర్వర్ స్లోతో కొంత అవస్థ, కొత్త విధానం ప్రారంభం



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ రేషన్ షాపుల ద్వారా సరఫరా విధానం నేటి నుంచి అమల్లోకి వచ్చింది. గత వైసిపి ప్రభుత్వ కాలంలో ప్రయోజనం లేకుండా నడిపిన ఇంటింటికీ పంపిణీ విధానానికి తెరపడింది. అయితే ప్రారంభ దశలో సర్వర్ స్లోగా ఉండటంతో కొన్నిచోట్ల లబ్ధిదారులు కొంత ఎదురు చూడాల్సి వచ్చింది. ఆధార్ ధృవీకరణ ఆలస్యంగా జరుగుతోంది.ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయి. 65 ఏళ్ల పైబడినవారికి, దివ్యాంగులకు మాత్రం ఇంటికే పంపిణీ కొనసాగుతుంది. ప్రజలు వీధుల్లో వ్యాన్ కోసం వేచి ఉండాల్సిన అవసరం ఇక లేదు. సమయం అనుకూలంగా ఉంటే షాపుకే వెళ్లొచ్చు. బియ్యం అక్రమ రవాణా తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పారదర్శకత, కట్టుబాటు దిశగా మరో ముందడుగు. మొదటిరోజు సర్వర్ స్లోగా ఉండడంతో రేషన్ కోసం భారులు తీరిన లబ్ధిదారులు వెనుతిరిగారు.



## రేషన్ దుకాణాలను ప్రారంభించిన నాయకులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో ఆయా గ్రామాలలో ప్రభుత్వం రేషన్ దుకాణాలను స్థానిక అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు ఆదివారం దుకాణాలను ప్రారంభించి సరుకులను కార్డు దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వాహనాలు వల్ల రేషన్ మాఫియా అక్రమాలకు చెక్ పెట్టేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. మరలా పాత పద్ధతిలోనే ప్రతిరోజు రెండు పూటలా దుకాణాలలో సరుకులు పంపిణీ చేస్తారని ఆదివారం కూడా పంపిణీ జరుగుతుందని వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వచ్చి అందిస్తారని ప్రతినెల 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేస్తారని వారు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గత ప్రభుత్వంలో వాహనాలు ఎప్పుడు వస్తాయో అంటూ బజార్ల వైపు ఎదురుచూస్తూ ఉండవలసిన పరిస్థితి లేదని ఇంటి పక్కనే కూతవేటు దూరంలో ఉన్న షాపులలో మనకు కాళీ సమయంలో కావలసిన సరుకులను తెచ్చుకోవచ్చని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మండలంలో రేషన్ సరుకులు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ సరుకులుజూన్ నెలకు సంబంధించి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆయా గ్రామాల్లో అధికారులు నాయ కులు డీలర్లు అట్టహాసంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మండల తహ శీల్దార్ పి.వెంకటేశ్వర్లు పలుగ్రామాల రేషన్ దుకాణాలు సందర్శించి పంపిణీ కార్యక్రమం పరిశీలించారు. రేషన్ పంపిణీ సందర్భంగా మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో రేషన్ పంపిణీని మండల టిడిపి నాయకులు ఏ.రామకృష్ణంరాజు సుబ్బలక్ష్మమ్మ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వినియోగదా రులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీలో అక్రమాలు జరగకుండా ప్రతిఒక్కరికీ రేషన్ అందించాలని లక్ష్యంగా రేషన్ దుకాణాల వద్ద పంపిణీ ప్రారంభించినట్లు నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో అట్లూరి రామకృష్ణం రాజు, విఆర్వో మాల్యాద్రి, స్థానిక నాయకులు, డీలర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళ పల్లి గ్రామంలో ఆదివారం మామిడాల సుబ్బారావు ఆధ్వర్య ంలో దాతలు సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని చుట్టుపక్కల షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించుకొని తదుపరి మందులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొగడదండ రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత సేవ అందిస్తున్నందుకు మామిడాల సుబ్బారావును అభినందిస్తూ, తన వంతు సహాయంగా పదివేల విలువైన వైద్య కిట్టును వారికి బహుకరించారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల లోని పెదపులివర్రు 33/11కె వి విద్యుత్తు సబ్ స్టేషన్ ఫీడర్ పరిధిలో సోమవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ యం శాంతకుమారి ఆది వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పెదపులివర్రు,పెదపాలెం,గుత్తావారి పాలేం,కోళ్లపాలెం,ఓలేరు, తుర్పుపాలెం పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈఅంతరాయన్ని,అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్ర మైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆది వారం విశేషపూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవ స్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసిం హబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆది నారా యణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనం తరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజి ంచి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పి ంచి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసా దాలు అందజేశారు. దేవ స్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. వేసవి సెలవులు పెండ్లిము హుర్తాల సందర్భంగా దేవ స్థానంనకు భక్తులు తండోపతండాలుగా తరలి రాగా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు వసతులు కల్పిం చారు. ఈ కార్యక్రమ ంలో దేవస్థానం ఇఓ శ్రీగిరి రాజు నరసింహ బాబు, ఎంపిటిసి మన్నేపల్లి పెద్దన్న వెంకటసు బ్బమ్మ, ట్రస్టుబోర్డు మాజీమె ంబర్ సంగిశెట్టి వెంకటలక్ష్మమ్మ, పలువురు నాయకులు, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## తురిమెల్ల హైస్కూల్ హెచ్‌ఎంగా మొయినుద్దీన్



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని తురిమెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మొయినుద్దీన్ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. కంభం గవర్నమెంట్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా, జిల్లా ఉర్దూ డిఐగా బాధ్యతలు నిర్వర్తించిన మొయినుద్దీన్ పదోన్నతిలో భాగంగా తురిమెల్ల గవర్నమెంట్ హైస్కూల్ గ్రేడ్-2 హెచ్‌యంగా పదోన్నతి పొందారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆయనకు సాదర స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మొయినుద్దీన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## కోవిలంపాడులో నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత : ఏఇ రసూల్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ఉప విద్యుత్ కేంద్ర పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని మండల విద్యుత్ ఏఇ షేక్ రసూల్ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలకు సంభందించి 11కె.వి.ఫీడర్ పరిధిలో లైన్లు సరిచేయడం మరమ్మతులు చేయడం జరుగుతుందని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాల ప్రజలు విద్యుత్తు వారికి సహకరించాలని ఏఇ రసూల్ తెలిపారు.

# డా.బిఆర్.అంబేద్కర్‌కి అంబేద్కర్ వారసులు ఘన నివాళి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీలోని ఒంగోలు బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ప్రతి నెల ఒకటో తారీకున పూలమాలలు వేసే కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశలు పనిచేసే కులమత ప్రాంత భేదం లేకుండా మన దేశానికి రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అన్నారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాది రిటైర్డ్ పాప బత్తిని నారయ్య, అఖిలభారత మాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ, సిపిఐ జిల్లా నాయకులు వై.రవీంద్ర బాబు, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, ప్రధాన కార్యదర్శి కొటికల బాల బాదుర్ల, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి దశరథ, ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, పలుకూరి భాస్కర్, దమ్ము శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ నాయకులు కుదారి రామ్మోహన్, లాయర్ సిహెచ్ కిషోర్, రిటైర్డ్ విఆర్ఓ కలుకూరి వెలుగొండయ్య, కుదారి కొండయ్య, మాజీ ఆర్మీ కే.బాబు రావు, కళ్ళు వెంకట నారాయణ, జొన్నలగడ్డ ధర్మేంద్ర, కొటికల సురేంద్ర, దారా మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేసిన తహసీల్దార్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు పోలవరం శంకరాపురం రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరుకుల పంపిణీని తహసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని, తూకం, ధరలో తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకొని వేషంలో కారణాలు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తహసి ల్దార్ వెంట వీఆర్వోలు కావూరి దయానందం, సుజాత, తేజ, సర్పం చులు కూరపాటి మహేశ్వరి, నారాయణస్వామి, మాజీ సర్పంచ్ మాలెంపాటి మల్లి కార్జునరావు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కె.బుచ్చిబాబు, డీలర్లు వి.నాగేశ్వరరావు, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నారాయణ స్వామిని దర్శించుకున్న చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం పునః నిర్మాణ కమిటీ సభ్యులు ఆదివారం, మిట్ట పాలెం నారాయణ స్వామిని దర్శించుకుని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం చిన్నగొల్లపల్లి, పునః నిర్మాణం గురించి ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబుతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలు చర్చించి త్వరలో గుడి పునః నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశంలో ఆలయ పునః నిర్మాణ కమిటీ చైర్మన్ సానికొమ్ము జగన్ మోహన్ రెడ్డి, సానికొమ్ము కాసిరెడ్డి, మాలపాటి కృష్ణా రెడ్డి, బత్తుల శ్రీనివాసుల రెడ్డి, బైరా వెంకట నారాయణ, మల్లల కాశిరెడ్డి, మాలపాటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నియామకం



మార్టూరు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ మేరకు ఆదివారం మార్టూరు పట్టణ అధ్యక్షునిగా షేక్ వహీద్‌ని, ప్రధాన కార్యదర్శిగా షేక్ అబ్దుల్ సలాంని నియమించారు. పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త పెదపూడి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మందపాటి కిషోర్ హాజరయ్యారు. జిల్లా సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, సకల ఆంజనేయులు, షేక్ మస్తాన్ వలి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హైస్కూల్ హెచ్‌ఎంగా అబ్దుల్ సత్తార్



కంభం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడి గా టి.అబ్దుల్ సత్తార్ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల నిర్వహి ంచిన బదిలీల్లో భాగంగా ఆయన అర్ధవీడు గవర్నమెంట్ హై స్కూల్ నుండి కంభం గవర్నమెంట్ హైస్కూల్ హెచ్‌యంగా బదిలీ అయ్యారు. ప్రధానో పాధ్యాయుడి గా, అర్ధవీడు, బెస్తవారిపేట మండలాలలో యంఇఓ-1గా అను భవం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్‌లో విశిష్ట నైపుణ్యాలున్న వ్యక్తి, కంభం ప్రాంత వాసులకు సుపరిచితుడైన అబ్దుల్ సత్తార్ హెచ్‌యంగా రావడం సంతోషంగా ఉందంటూ ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఆయనకు సాదర స్వాగతం పలికారు.

## పిల్లలలో మానసిక ఉల్లాసం పెరగాలి



దర్శి, మేజర్‌న్యూస్: దరిశి బాలోత్సవం చిల్డ్రన్స్ క్లబ్ అధ్వర్యంలో 3వ రోజు కార్యక్రమాలలో ఉత్సాహంగా జరిగాయి. అందులో భాగంగా అభ్యుదయ గీతాలు, డ్యాన్స్, మ్యాథ్స్ పజ్లమెంటల్స్, పేపరు క్రాఫ్టింగ్ అంశాలను బి.రాజారమేష్, వై.శ్రీనివాసరెడ్డి, ఉప్పుమోహానరావు, రమాదేవి, శిక్షణ ఇచ్చారు. రమేష్ మాట్లాడుతూ పిల్లలలో సృజనాత్మకత పెంపోదాలంటే చదువుతో పాటు ఆటలు, పాటలు, నీతి కథలు, దేశభక్తి, వ్యాయామం సమాజం పట్ల అవగాహన అవసరమని అలా లేకుండా 4 గోడల మధ్య బాల బాలికలు బందిలుగా మారుతున్నారని మానసిన ఒత్తిడిని తట్టుకోలేక చిన్న, చిన్న విషయాలకే కుంగిపోవడం జరుగుతుందని, సెల్ ఫోన్లుకే పరిమితం కావడం జరుగుతుందని ఈ పెను ప్రమాదం నుంచి కాపాడి, ప్రత్యామ్నాయ సంస్కృతిని ముందుకు తీసుకురావడానికి బాలోత్సవాలు కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. మొత్తం 70 మంది పిల్లలు పాల్గొని అనేక మెలుకువలు తెలుసుకోవడం, విజ్ఞానం పెంచుకోవడం జరిగిందని, సొంతంగా నేర్చుకోవడం జరుగుతుందని నిర్వాహకులు ఉప్పు నారాయణ, రమాదేవి, కె.వి పిచ్చయ్య, ఆదినారాయణ, నాగేశ్వరరావు తెలిపారు.

## పండగ వాతావరణంలో రేషన్ పంపిణీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కే.రామ లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేది. ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు.. ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ తూము సంజీవయ్య, తూము రవికుమార్ బీసీ సెల్ నాయకులు పి.రమేష్ బాబు, తాసిల్దార్ కే.సంజీవరావు, షేక్ మీరా మోహిద్దిన్, విఆర్ఓ శివా రెడ్డి, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి మరణ వార్త విని మరొకరు హఠాన్మరణం

తిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన గుంటక పెద్దన్నరెడ్డి భార్య రవణమ్మ కొన్నాళ్లుగా అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం గుంటూరులో మృతి చెందింది ఈ విషయాన్ని సమీప బంధువైన తంగిరాల పెద్ద అంజిరెడ్డి భార్య నాగమ్మకు ఆదివారం ఉదయమే రవణమ్మ మరణ వార్త విని ఒక్కసారిగా నాగమ్మ ఇంట్లో కుప్పకూలిపోయింది. దీంతో ఇరుగుపొరుగువారు సమీబంధువులు అందరూ వచ్చి నాగమ్మకు పసుపుతో అరికాళ్ళు అరచేతులు వేడి వచ్చేదాకా రుద్దారు. వెంటనే త్రిపురాంతకంలోని వైద్యశాలకు తీసుకెళ్లి అక్కడి వైద్యుల సలహాతో వినుకొండ వైద్యశాలకు తరలించారు. వినుకొండ వైద్యశాలలో నాగమ్మను చూసిన వైద్యులు ఆమె మృతి చెందిందని డాక్టర్లు చెప్పడంతో గ్రామంలో ఇరువురికి బంధువులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరిరు వురి మరణ వార్త వినగానే గ్రామంలో విషాద ఛాయలుము కున్నాయి. కాగా ఒకరు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మరొకరు వెంటనే మృతి చెందటం ప్రతి ఒక్కరిని ఆలోచిం పజేసి బాధాతప్త హృదయంతో బాధపడుతున్న బంధు గణం కుటుంబ సభ్యుల రోదనలు చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు. గ్రామం నిర్మాణమై ఎన్నిండ్లైందో కానీ ఈ విధంగా ఒకే రోజు ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొద టిసారి అని గ్రామస్తులంతా ఆవేదన వ్యక్తం చేశారు.



## బిజెపి నూతన కమిటీ నియామకం

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల భారతీయ జనతా పార్టీ చీరాల పట్టణ నూతన కార్యవర్గ నియామకాలు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చీరాల సెంటర్లో బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నియామక ప్రక్రియ జరిగింది. నూతన పట్టణ అధ్యక్షురాలుగా గుద్దంటి భవాని, ప్రధాన కార్యదర్శులుగా మన్నవ సుజాత, గోలి సాయిరాం, ఉపాధ్యక్షులుగా స్వర్గం వెంకటేశ్వర్లు, అయితా రామకృష్ణ, దివి శ్రీనివాసరావు, ఆశాది శేఖర్ రెడ్డి, కార్యదర్శులుగా గుగ్గిలం నాగలక్ష్మి, లక్కాకుల శ్రీనివాసరావు, గుజ్జరి వాసుదేవరావు, ట్రెజరర్ గా తెల్లాకుల అయ్యప్ప నియమితులయ్యారు. కార్యక్రమంలో బండారుపల్లి హేమంతకుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలతోనే భూమి సారవంతం: కె.వి.కె శాస్త్రవేత్త



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి, కొత్తపల్లి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం వారి నిర్వహి స్తున్న వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా ఖ్రీ ఖరీప్ పంటలపై అవగాహన కార్య క్రామం కె.వి.కె డే నోడల్ ఆఫీసర్ కె.సంధ్యరాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలంలో జిల్లా నోడల్ ఆఫీసర్,కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి, సమన్వయ కర్త డాక్టర్ జి.రమేష్ మాట్లడుతూ రైతులు రసాయన ఎరువులు ఎక్కువగాను, సేంద్రియ ఎరు వులు తక్కువగా వేయటం వలన భూమి సారంవంతం తగ్గి పంట దిగుబడిలోనే కాక పురుగు తేగుళ్ళ ఆశి స్తున్నాయి అని తెలిపారు భూమిలో లోపాలు, సారవంతం తెలుసుకోకుం డా పంట వేయడం వలన రైతులు చాల నష్ట పోతున్నారు. ముఖ్యం గా వరి సాగుచేసే భూమ లో స్థూల పోషక లోపాలు ఎక్కువగా కాబటి వారు మట్టి పరీక్షలు చేయిం చుకోని లోపలలను సవరించే కోవా లని తెలిపారు. దర్శి ఎడిఎ బాలజినాయక్ మాట్లకూ వరి పంటలో వచ్చే ఉల్లికోడు, పురుగు తెగుళ " పై రైతుల ముం దుగా తీసుకోవాలసిన జాగ్రత్త లు గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి యం.రవి వెంకన్న బాబు, నోడల్ డే ఆఫీసర్ కె. సంధ్యరాణి, కెవికె. సిబ్బంది, జిల్లా అనుబంధన శాఖ అధికారులు, రైతు గ్రామా రైతలు పాల్గొన్నారు.